ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

మంచిర్యాలటౌన్, జూన్ 15: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇకనుంచి ప్రతి సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయాల్లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంచిర్యాల సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణిలో తెలియజేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై సత్వర స్పందన ఉంటుందని తెలిపారు. ప్రజావాణిలో విద్యుత్ అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సెక్షన్ ఆఫీస్, సబ్‌డివిజన్ కార్యాలయం, ఈఆర్వో కార్యాలయం, డివిజన్ ఆఫీస్‌లలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్కిల్ కార్యాలయాల్లో విద్యుత్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేటగాళ్లపై విచారణ

కాగజ్‌నగర్, జూన్ 15: కాగజ్‌నగర్ మండలంలోని వేంపల్లికి చెందిన వేటగాళ్లను విచారిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు శనివారం తెలిసింది. కాగజ్‌నగర్ మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దుప్పిని వేటాడి సిర్పూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులకు విక్రయించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో అటవీ శాఖ అధికారులు ఆ ముగ్గురిని అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, జూన్ 15: మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడ, అశోక్‌రోడ్ మధ్యలో రైల్వే శాఖ ఆధ్వర్యంలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నందున ఈ నెల 16న తాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. దీంతో 16 వార్డు అశోక్‌రోడ్ ఏరియాలో తాగునీటి సరఫరా నిలిపివేయనున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

PLOT FOR SALE

★NH-63 ఆనుకొని ఉన్న రెసిడెన్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆంధ్ర కాలనీ, పాత రైస్‌మిల్ ఎదురుగా, ఉత్కూర్, లక్ష్టెట్టిపేట్ దగ్గర. ప్లాట్ ఏరియా: 10 గుంటలు. 9963557131.
NT-325816

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలి

- హంతకుడిని కఠినంగా శిక్షించాలి
- ప్రభుత్వానికి ప్రజాసంఘాల డిమాండ్



దహెగాం : చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కేశవరావు మాదిగ

కాగజ్‌నగర్ : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్ బాబు, నాయకులు

దహెగాం, జూన్15 : కామంధుడి చేతిలో హత్యాచారానికి గురైన దహెగాం మండల కేంద్రానికి చెందిన చిన్నారి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ విజిలెన్స్ సభ్యుడు రేగుంట కేశవరావు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 10 ఎకరాల భూమి అందించడంతో పాటు బాధ్యులను ఉరితీయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల రమేశ్ మాదిగ, అధికార ప్రతినిధి రేగుంట మహేశ్, మండల నాయకులు శ్రీనివాస్, ఆరె సంక్షేమ సంఘం నాయకులు ఎల్కరి ప్రశాంత్, విలాస్, తదితరులు పాల్గొన్నారు.

హంతకుడిని కఠినంగా శిక్షించాలి

కాగజ్‌నగర్, జూన్ 15: దహెగాం మండలకేంద్రానికి చెందిన చిన్నారిని హత్యాచారం చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో శనివారం కొవ్వొత్తులతో నిరసన తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల మత్తులోనే యువత ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు.

మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 15 : చిన్నారిపై లైంగికదాడి చేసి దారుణంగా హత్య చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం ఆరే సంక్షేమ సంఘం నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామం లో అర్ధరాత్రి చిన్నారిపై కామాంధుడు చేసిన అత్యాచారం, హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోలే బిక్కాజీ, ఆసిఫాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు బోటు పెళ్లి అన్నారావ్,నాయకులు మారుతి,రమేశ్, దిలీప్, బొట్టుపెల్లి ప్రశాంత్, గేడేకార్ సంతోష్ కుమార్, శ్యామరావ్,మోహన్, బుజడి వెంకన్న, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో వినతిపత్రం ఇస్తున్న ఆరే సంక్షేమ సంఘం నాయకులు

హంతకుడిని శిక్షించాలి

సీసీసీ నస్పూర్, జూన్ 15: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేళ్ల చిన్నారిపై లైంగికదాడి చేసి, హత్య చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి గోదారి వెంకటసాయి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి ఈ దారుణానికి పాల్పడ్డ మానవ మృగాన్ని కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. చిన్నారి తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని ప్రకటించారు.

జిల్లాలో చెరువుల రక్షణకు ప్రత్యేక చర్యలు

నస్పూర్, జూన్ 15 : జిల్లాలో చెరువుల రక్షణ, పునరుద్ధరణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్లు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని చెరువుల రక్షణ, పునరుద్ధరణపై తీసుకున్న చర్యలు, ఎదుర్కొన్న సవాళ్లు, పరిష్కారాలు తదితర అంశాలపై అధ్యయనం చేసి రాష్ట్రంలో చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ రూపొందించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేసిన నీటి నిల్వలు, బఫర్ జోన్, చెరువులో నీటి సరఫరా జరిగే ప్రాంతాలు, ఆక్రమణలను గుర్తించాలని సూచించారు. జూలై 5 లోగా సూక్ష్మ కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్

కవ్వాల్ అడవుల రక్షణకు స్థానికులు కృషి చేయాలి

జన్నారం, జూన్ 15 : కవ్వాల్ అడవులు కాపాడడంలో స్థానిక ప్రజలు ముందుండాలని జన్నారం ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మ రావు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ టింబర్ డిపో కార్యాలయంలో మాట్లాడారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌డ్ అడవుల రక్షణ ఒక్క అటవీ శాఖ అధికారులపైనే ఉన్నదని ప్రజలు అనుకోవద్దని చెట్లను రక్షించడంపై అందరూ బాధ్యత వహించాలన్నారు. పక్షులు, వన్యప్రాణులు అడవుల్లో ఉండడంతో ఎంతో దూరప్రాంతాల్లో ఉన్న ప్రజలు కవ్వాల్‌ను సందర్శించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారని రాబోయే రోజు లు పర్యాటకుల తాకిడి ఎక్కువై ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పీ పోచమల్లు, రవీందర్, ఎఫ్ఎస్వో గోపీకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అవినీతి లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

లక్షెట్టిపేట,జూన్ 15: లక్షెట్టిపేట మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అవినీతికి చోటు ఉండకుండా పని చేయాలని అధికారులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆదేశించారు. పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య అధ్యక్షతన నిర్వహించిన పాలక వర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీకి వచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనుల ఖర్చులను సమావేశంలో వివరించారు. వర్షాల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఎమ్మెల్యేను మున్సిపల్ కమిషనర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

వాలీబాల్ కిట్లు అందజేసిన సీఐ శ శేఖర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్

యువత సన్మార్గంలో నడవాలి

మందమర్రి, జూన్ 15: యువకులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిచి ఉన్న ఊరుకు కన్న వారికి మంచి పేరును తీసుకు రావాలని మందమర్రి సీఐ శేఖర్ రెడ్డి సూచించారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు 'పోలీసులు మీ కోసం' కార్యక్రమంలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో యువకులకు శనివారం వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది గోపాల్, విశ్వనాథ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

'గుడ్ టచ్..బ్యాడ్ టచ్' పై అవగాహన

కోటపల్లి, జూన్ 15 : కోటపల్లి మండలంలోని బావనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పైన పాఠశాల హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు చిన్నారి దశ నుంచే అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మద్దూరి భాగ్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 15: బడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జనకపూర్, సాలేగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్‌తో కలిసి సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగ రావు, నోడల్ అధికారి ఉదయ్‌బాబు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీకాంత్, నాయకులు, విద్యార్థులు తదితరులున్నారు.

పిడుగు పడి ఎద్దు మృతి

బాధిత రైతును పరామర్శిస్తున్న నాయకులు

తాండూర్, జూన్ 15 : తాండూర్ మండల కేంద్రంలోని వాల్మీకి నగర్ కి చెందిన జంశెట్టి గట్టుమల్లయ్యకు చెందిన ఎద్దు శనివారం సాయంత్రం పిడుగు పాటుకు గురై మృతి చెందింది. ఎద్దు యజమాని మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం 15 రోజుల క్రితమే తాండూర్ బారె వాడకు చెందిన రైతు వద్ద 70 వేల రూపాయలకు ఎద్దుల జత తీసుకున్నాడు. రెండింటిలో ఒకటి ఈరోజు పిడుగు పడి మృతి చెందడంతో ఆ రైతు కన్నీరు మున్నీరు అవుతున్నాడు. తాండూరు సహాయక పశు వైద్యాధికారి వచ్చి ఎద్దుని పరిశీలించారు. ఎంపీటీసీ సీరంగిశంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా సంఘటన స్థలానికి వచ్చి రైతును పరామర్శించారు. రైతులు పశువులకు సైతం ఇన్సూరెన్స్‌లు చేసి ఉంటే బాగుంటుందని, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మిషన్ భగీరథ సర్వే

జైనూర్ జూన్ 15 : మండలంలోని ధబోలి గ్రామపంచాయతీ పరిధిలోని గారెన్‌గూడ, శేకుగూడ, వడ్డెరగూడ, లోద్దిగూడ, జాడుగూడ తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి ఉదయ్ రాంప్రసాద్ మిషన్ భగీరథ నీటిపై శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిరోజూ మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారని ఆయన అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, కారోబార్ చిన్ను, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

18న కలెక్టరేట్ వద్ద ధర్నా

కోటపల్లి, జూన్ 15 : పోడు హక్కు పత్రాలు కలిగిన రైతుల భూములను ట్రాక్టర్‌లతో దున్నుకొని వ్యవసాయం చేసే వీలును కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న మంచిర్యాల కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర పున్నం పిలుపునిచ్చారు. పోడు భూములు కలిగిన రైతులకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని, హక్కు పత్రాలు లేని రైతులకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలనే డిమాండ్‌తో ధర్నా చేస్తున్నట్లు వివరించారు.

ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ

తాండూర్, జూన్ 15 : ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్‌కు సబ్సిడీలపై దరఖాస్తు చేసుకొని అమలు కానీ లబ్ధిదారుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను శనివారం ఎంపీడీవో పీ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ ఆన్‌లైన్ ప్రక్రియ ఎంపీడీవో కార్యాలయంలో నిరంతరం కొనసాగుతుందన్నారు.

లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారం

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

లక్షెట్టిపేట, జూన్ 15: లక్షెట్టిపేట మార్కెట్ యార్డులో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నానని తెలిపారు. కొత్త పాలక వర్గం సభ్యులు కూడా ఈ ప్రాంతం రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా దాసరి ప్రేంచంద్, ఉపాధ్యక్షుడిగా ఎండీ. ఆరీఫ్‌తో పాటు సభ్యులుగా గాండ్ల విజయ్‌కుమార్, కనక జంగు, కస్తూరి రాజన్న, గోపతి సునీత, తోట రమేశ్, పాలుసాని రవీందర్‌రావు, బండ రాకేశ్, బొప్పు వెంకటయ్య, గంగుల వెంకటస్వామి, పాలకుర్తి బుచ్చయ్య, బీరెల్లి రాజన్న, మల్యాల గణపతి స్వామితో ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఎంపీపీ అన్నం మంగ, దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి, కౌన్సిలర్లు చెల్ల నాగభూషణం, సురేశ్ నాయక్, లక్షెట్టిపేట వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బియ్యాల తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి రమేశ్, అంకతి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్, జిల్లా మర్కెటింగ్ అధికారి గజానంద్, సెక్రటరీ శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

దండేపల్లి, జూన్15: లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రాజుగూడకు చెందిన కన్నాక జంగును స్థానిక నాయకులు మండలంలోని తాళ్లపేటలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కంది హేమలత- సతీశ్‌కుమార్, నాయకులు అడాయి కాంతారావు, ఎర్రం మల్లేశ్, నర్సయ్య, లచ్చయ్య, చంద్రయ్య, సాదిక్, తాజీం, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



డైరెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

బక్రీద్‌ను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- శాంతి కమిటీ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్

మత పెద్దలతో మాట్లాడుతున్న ఏసీపీ ప్రకాశ్

మంచిర్యాల ఏసీసీ, జూన్ 15: ప్రశాంత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించాలని మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో మంచిర్యాల పట్టణ ముస్లిం కమ్యూనిటీ పెద్దలతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సోమవారం బక్రీద్ పండుగ నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. మంచికి మారుపేరు మన మంచిర్యాల అని, అలాంటి ఊరికి చెడు పేరు తీసుకురావద్దని, హిందూ ముస్లింలు సోదరభావం కలిగి ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఏసీపీతో పాటు పట్టణ సీఐ బన్సీలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ షురూ

తాండూర్‌లో మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్

తాండూర్, జూన్ 15 : రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీస్‌లో భాగంగా తాండూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం వాలీబాల్ టోర్నీ ప్రారంభమైంది. మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ యువత తమ నైపుణ్యాలను, ప్రతిభను ప్రదర్శించేందుకు వారికి ఉత్తమ వేదికను అందించడమే లక్ష్యమన్నారు. తల్లిదండ్రులు, పౌర సమాజ సభ్యులు, పోలీసులు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం సమష్టి బాధ్యత అన్నారు. యువతరాన్ని డ్రగ్స్, వ్యసనాలు, సామాజిక వ్యతిరేక, జాతీయ వ్యతిరేక చర్యల నుంచి దూరంగా ఉంచేందుకు, వారిలో ఉన్న ప్రతిభను చాటేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంపై తాండూర్ సీఐ కుమారస్వామిని, సర్కిల్ పోలీసుల అభినందించారు. ఈ నెల 16 వరకు జరుగనున్న ఈ టోర్నీలో తాండూర్ సర్కిల్ పోలీస్ పరిధిలోని భీమిని, కన్నెపల్లి, తాండూర్, మాదారం పోలీస్ స్టేషన్‌ల పరిధికి చెందిన 16 జట్లు టైటిల్ కోసం తలపడుతున్నాయి. జట్లను రెండు ఏ,బీ పోల్ గ్రూపులుగా వర్గీకరించి లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, సీఐ కుమారస్వామి, తాండూర్ ఎస్ఐ సీహెచ్ కిరణ్‌కుమార్, భీమిని, కన్నెపల్లి, మాదారం ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బెల్టు షాపులు

- పట్టించుకోని అధికారులు
- యథేచ్ఛగా దందా
- మందు బాబుల జేబులకు చిల్లు

కాగజ్‌నగర్, జూన్ 15: కాగజ్‌నగర్ పట్టణంతో పాటు డివిజన్‌లో జోరుగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నా పోలీసు, ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. కాగజ్‌నగర్ పట్టణంలో 30 వార్డులు ఉండగా సుమారు 60 వేల జనాభా ఉన్నది. పట్టణంలో వీధి వీధినా బెల్టు షాపులు నిర్వహించడంతో ఎనీ టైం మందు అందుబాటులో దొరుకుతున్నది. బెల్టు షాపుల నిర్వాహకుల వద్ద మామూళ్లు ముట్టడంతోనే చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏడు మండలాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు

కాగజ్‌నగర్ డివిజన్‌లోని సిర్పూర్, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్, దహేగాం, కాగజ్‌నగర్ మండలాలు ఉన్నాయి. 14 మద్యం దుకాణాలు ఉన్నప్పటికీ మండలకేంద్రాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. పోలీసు అధికారులు అడపా దడపా బెల్టు షాపులపై దాడులు నిర్వహించినప్పటికీ పూర్తి స్థాయిలో నివారించడంలో విఫలమవుతున్నారు. .

అధిక ధరలకు విక్రయాలు

విస్కీ, బ్రాందీ ఒక క్వాటర్‌పై ఎమ్మార్పీ ధరకంటే రూ.20 నుంచి రూ.30 వసూలు చేయగా, ఒక బీర్‌పై రూ.30 నుంచి రూ.40 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని మండలాల్లో బెల్టు షాపుల్లో లభించే మద్యం బ్రాండ్లు, లైసెన్స్ మద్యం దుకాణంలో అభించకపోవడం గమనార్హం. ఇదేమిటని ప్రశ్నిస్తే స్టాక్ వచ్చిన వెంటనే బెల్టు షాపుల నిర్వాహకులు స్టాక్ మొత్తం తీసుకెళ్తున్నారని సమాధానం వస్తున్నది.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మద్యం దుకాణాదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. నాటు సారా తయారీ, విక్రయాలు, బెల్టు షాపుల నిర్వహణ చట్ట విరుద్ధం. అధిక ధరలకు మద్యం విక్రయించినా బెల్టు షాపులు నిర్వహించినా, నాటు సారా తయారు చేసినా, నాటు సారా ముడి సరుకు విక్రయించినా తమకు సమాచారం అందించాలి.

-రవి, కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ

అవార్డు గ్రహీతకు సన్మానం

అవార్డు గ్రహీత శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

జన్నారం, జూన్ 15 : మండల కేంద్రానికి చెందిన నాసాని శ్రీనివాస్ పోలీస్ శాఖ అదనపు డీజీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటుగా రూ.20 వేల రివార్డు పొందినందుకు మండల మున్నూర్ కాపు సంఘం ఆధ్వర్యంలో గోపీ సత్యనారాయణ పాటుగా సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్కల మల్లయ్య, పూదరి నర్సయ్య, కే భూమన్న, దాసరి రాజన్న, అప్పల జలపతి, దాసరి శ్రీనివాస్, ఏ నర్